## రెండు నామినేషన్లు దాఖలు

మణుగూరు టౌన్, నవంబర్ 6: పినపాక అసెంబ్లీ స్థానానికి సోమవారం స్వతంత్ర అభ్యర్థిగా పాల్వంచ దుర్గ, భారత కమ్యూనిస్ట్ విప్లవకారుల సమైక్యత కేంద్రం నుంచి వాసం మంగయ్య నామినేషన్ వేశారు. వీటిని రిటర్నింగ్ ఆఫీసర్ అధికారి ప్రతీక్ జైన్ స్వీకరించారు.

## గుండెపోటుతో అటవీ అధికారి మృతి

ఆళ్ళపల్లి, నవంబర్ 6: మండలంలోని కాచనపల్లి ఫారెస్ట్ రేంజ్ అటవీ రామవరం బీట్ ఆఫీసర్ అంగోతు బాలాజీ(53) సోమవారం గుండెపోటుతో మృతిచెందారు. ఆయన 2019 నుంచి ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. ఆయన అక్కడే సోమవారం ఉదయం మృతి చెందారు. ఆయన మృతిపట్ల అటవీ అధికారులు సంతాపం తెలిపారు.

## వివాహిత ఆత్మహత్య

మణుగూరు టౌన్, నవంబర్ 6: కుటుంబ కలహాల నేపథ్యంలో వివాహిత ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. కరీంనగర్‌కు చెందిన ప్రియాంక(33), సింగరేణి మణుగూరు ఏరియా ఉద్యోగి ఉదయ్ 2014లో ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరు మణుగూరులోని పీవీ కాలనీలో ఉంటున్నారు. ఉదయ్‌కు ఇటీవల మందమర్రి బదిలీ అయింది. అప్పటి నుంచి ఉదయ్ అమ్మమ్మతో కలిసి ప్రియాంక పీవీ కాలనీలోనే ఉంటున్నది. ప్రియాంకను ఆమె తల్లితండ్రుల వద్దకు పంపడం లేదు. ఆమెకు కట్నం వేధింపులు మొదలయ్యాయి. తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆమె సోమవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ప్రియాంక-ఉదయ్ దంపతులకు ఆరేళ్ల పాప ఉంది. ప్రియాంక తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదైంది. ఎస్సై శ్రీనివాస్ దర్యాప్తు చేస్తున్నారు.

## నివాళి అర్పించిన ఎమ్మెల్యే వనమా


నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే వనమా

చుంచుపల్లి, నవంబర్ 6: సీపీఎం సీనియర్ నాయకుడు గుగులోత్ ధర్మా సోమవారం అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మృతుడి స్వగృహానికి చేరుకున్నారు. ధర్మా మృతదేహానికి నివాళి అర్పించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ బదావత్ శాంతి, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, నాయకులు కాసుల వెంకట్, ఎండీ రజాక్, సత్యనారాయణ, రాజేష్ ఉన్నారు.

## పని ప్రదేశంలో అప్రమత్తంగా ఉండాలి


ఉత్తమ కార్మికులకు బహుమతులు అందజేస్తున్న అధికారులు

రామవరం, నవంబర్ 6: సింగరేణి ఉద్యోగులు పనిచేస్తున్న సమయంలో అప్రమత్తంగా ఉండి ప్రమాదాలను నివారించాలని సంస్థ జీఎం (ఈఅండ్ఎం యూజీ మైన్స్) రఘురామిరెడ్డి సూచించారు. సోమవారం ఆయన కొత్తగూడెం ఏరియాలోని ఆర్‌సీహెచ్‌పీ రుద్రంపూర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పని వేళల్లో మొబైల్స్‌ను పక్కనపెట్టాలన్నారు. అనంతరం ఉత్తమ కార్మికులకు బహుమతులు అందజేశారు. ఏరియా జీఎం శాలెంరాజు, ఎస్వోటూ జీఎం జీవీ కోటిరెడ్డి, ఏజీఎం ఈఅండ్ఎం దుర్గాప్రసాద్, హెచ్‌వోడీ కరీముల్లా, సేఫ్టీ కమిటీ మెంబర్లు నరేంద్రకుమార్, ఎస్ఈ శ్రీనివాస్, అడిషనల్ మేనేజర్ ఆంజనేయప్రసాద్, డి.వెంకటేశ్వర్లు, నరేందర్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల నివాళి

సారపాక, నవంబర్ 6: మండలంలోని తాళ్లగొమ్మూరుకు చెందిన అనుముల రాకేష్ ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతిచెందారు. మృతదేహాన్ని జడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత, నాయకులు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబీకులకు సంతాపం, సానుభూతి తెలిపారు. వీరిలో అన్వర్‌పాషా, బిక్కసాని శ్రీనివాసరావు, గోపిరెడ్డి రమణారెడ్డి, జలగం జగదీష్, కొనకంచి శ్రీను, లక్ష్మిచైతన్యరెడ్డి, సానికొమ్ము శంకర్‌రెడ్డి, తిరుపతి ఏసోబు, బెజ్జంకి కనకాచారి, చుక్కపల్లి బాలాజీ పాల్గొన్నారు.


బూర్గంపహాడ్: మోరంపల్లిబంజర్‌లో ప్రచారం చేస్తున్న రేగా కాంతారావు


బూర్గంపహాడ్: సీఎం సభాస్థలాన్ని డీఎస్పీతో కలిసి పరిశీలిస్తున్న రేగా కాంతారావు

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

### ఎన్నికల ప్రచారంలో రేగా కాంతారావు

బూర్గంపహాడ్, నవంబర్ 6: రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం.. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే, పార్టీ అభ్యర్థి రేగా కాంతారావు అన్నారు. మండలంలోని మోరంపల్లిబంజర్‌లో ఆదివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజలకు వివరించి, ఆదరించి ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ.. గత 50 ఏళ్ల పాలనను, కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల పాలనతో పోల్చి చూడాలని కోరారు. మన తెలంగాణ.. పదేళ్లకు ముందు ఎంత దుర్భరంగా ఉండేదో, ఈ పదేళ్లలో ఎంతగా అభివృద్ధి సాధించిందో గమనించాలని విజ్ఞప్తి చేశారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన విజయాలను ఓటర్లకు వివరించి, పార్టీ గెలుపునకు కృషి చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఓటర్లంతా కారు గుర్తుకు ఓటేయాలని, తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు-నాయకులు కామిరెడ్డి శ్రీలత, బిక్కసాని శ్రీనివాసరావు, గోపిరెడ్డి రమణారెడ్డి, జలగం జగదీష్, మేడం లక్ష్మినారాయణరెడ్డి, కామిరెడ్డి రామకొండారెడ్డి, కురుకుంట్ల చిన్నపరెడ్డి, చేతుల పెద్దవీర్రాజు పాల్గొన్నారు.

#### సీఎం ప్రజా ఆశీర్వాద సభ స్థలం పరిశీలన

బూర్గంపహాడ్, నవంబర్ 6: మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఈ నెల 13న జరగనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ స్థలాన్ని ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదివారం పరిశీలించారు. సభకు ఏర్పాట్లు చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులతో చెప్పారు. మణుగూరు డీఎస్పీ రాఘవేందర్‌రావు, పాల్వంచ సీఐ వినయ్‌కుమార్, ఎస్సై రాజ్‌కుమార్, పార్టీ ప్రజాప్రతినిధులు-నాయకులు పాల్గొన్నారు.

#### పల్లె పల్లెనా ప్రచార జోరు

కరకగూడెం, నవంబర్ 6: రేగా కాంతారావును గెలిపించాలని కోరుతూ మండలవ్యాప్తంగా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం తాటిగూడెం గ్రామంలో సర్పంచ్ కొమరం విశ్వనాథం ఆధ్వర్యంలో జరిగిన ప్రచారంలో కొలగాని పాపారావు, ఉప సర్పంచ్ జాడి నాగరాజు, నాయకులు కోటి, సంజీవ, ముసలయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పినపాక, నవంబర్ 6: మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం సాగిస్తున్నారు. పార్టీ మ్యానిఫెస్టో కరపత్రాలను ఇంటింటికీ పంచుతున్నారు. ఈ బయ్యారం గ్రామంలో సోమవారం నాయకులు-ప్రజాప్రతినిధులు బూర రమేష్, కోరెం రజిని, బత్తుల వెంకటరెడ్డి, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, ముల్లంగి వెంకటరెడ్డి, నాసర్‌రెడ్డి, గుండు రమేష్, వెన్న కాసిరెడ్డి ప్రచారం చేశారు.

సారపాక, నవంబర్ 6: మండలంలోని ఇరవెండి, కోయగూడెం, తాళ్లగొమ్మూరు, సారపాక, బూర్గంపహాడ్ తదితర గ్రామాల్లో వల్లూరిపల్లి వంశీకృష్ణ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు-నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గోపిరెడ్డి రమణారెడ్డి, జలగం జగదీష్, కొర్సా లక్ష్మి, కొనకంచి శ్రీను, బెజ్జంకి కనకాచారి, తిరుపతి ఏసోబు, గుల్‌మహ్మద్, బాలి శ్రీహరి, కనుకు వెంకటేశ్వర్లు, కోటమర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు టౌన్, నవంబర్ 6: రేగా కాంతారావును గెలిపించాలని కోరుతూ టీబీజీకేఎస్, బీఆర్ఎస్ నాయకులు సోమవారం రాజుపేట, పీకె-1 ఇంక్లైన్, కమలాపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వట్టం రాంబాబు, కీసర శ్రీనివాసరెడ్డి, కుర్రి నాగేశ్వరరావు, ఎన్ఎన్.రాజు, వూకంటి ప్రభాకర్‌రావు, వీరభద్రం, కాపా శివాజీ, ఎస్‌వీఎస్ఎన్. వర్మ, సిహెచ్‌వి.రెడ్డి, బానోత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

#### బాధిత కుటుంబాలకు రేగా పరామర్శ

అశ్వాపురం, నవంబర్ 6: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కందిమళ్ల శ్రీధర్‌రెడ్డి, ఎడ్ల సంతోష్‌రెడ్డి సంస్మరణ సభ సోమవారంజరిగింది. ఎమ్మెల్యే రేగా కాంతారావు హాజరయ్యారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.


పినపాక: బయ్యారంలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం


మణుగూరు టౌన్: కార్మిక వాడల్లో నాయకుల ప్రచారం


సారపాక: ఇరవెండిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు


కరకగూడెం: తాటిగూడెంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## 'యాదవ' యువజన కార్యదర్శిగా యాకయ్య

పాల్వంచ, నవంబర్ 6: అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా పల్లపు యాకయ్య యాదవ్ నియమితులయ్యారు. సోమవారం ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెలబోయిన రమేశ్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఆయనకు యాదవ సంఘం నాయకులు అభినందనలు తెలిపారు.

## బూర్గంపహాడ్ తహసీల్దార్ బదిలీ

సారపాక, నవంబర్ 6: బూర్గంపహాడ్ తహసీల్దార్ కొండపల్లి రాజారావు బదిలీ అయ్యారు. ఆయన కలెక్టరేట్‌లో రిపోర్ట్ చేశారు. ఆయన స్థానం లో కొత్తగూడెం కలెక్టరేట్ సూపరింటెండెంట్ తిరుమలాచారి రానున్నారు.

## 'ఎన్ఎస్ఎస్' శిక్షణ

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 6: రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం యాజమాన్యం వలంటీర్ల పిల్లల కోసం ఎన్ఎస్ఎస్ అవగాహన సదస్సు నిర్వహించింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హవీల, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వెంకట్ పాల్గొన్నారు.

## ప్రచార రథం ప్రారంభం

జూలూరుపాడు, నవంబర్ 6: బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ ఎన్నికల ప్రచార రథాన్ని పార్టీ స్థానిక కార్యాలయం వద్ద జడ్పీటీసీ భూక్యా కళావతి సోమవారం ప్రారంభించారు. నాయకులు, చావా వెంకటరామారావు, మూడు చిట్టిబాబు, దుద్దుకూరి నాగేశ్వరరావు, రాములు, నిమ్మటూరి కనకయ్య, యల్లంకి సత్యనారాయణ(వైఎస్), పుల్లయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.